సమస్యల్లో శివారు కాలనీలు

- రోడ్లు, డ్రెయినేజీలు అస్తవ్యస్తం - ఇంట్లో నుండి బయటకు రాలేని దుస్థితి - ఇంటి పన్ను చెల్లిస్తున్నా మెటల్ రోడ్లు కూడా లేవు

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్

కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని శివారు కాలనీల ప్రజలు సమస్యలతో సతమత మవుతున్నారు. రోడ్లు, డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇంట్లో నుంచి బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. 10 నుంచి 20 సంవత్సరాలుగా ఇంఇపన్ను చెల్లిస్తున్నా మెటల్‌రోడ్లు కూడా వేయడం లేదు. వర్షాకాలంలో మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. పేరుగొప్ప ఊరుదిబ్బ అన్నచందంగా శివారు కాలనీల పరిస్థితి మారింది.

శివారు కాలనీలు సంతోష్ నగర్, విష్ణు టౌన్‌షిప్ మధ్య ఉండే టిజివి కాలనీ, ఆంధ్ర బ్యాంకు కాలనీలకు ఒకవైపు కోడుమూరు మరోవైపు కర్నూలు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఇద్దరు కార్పొరేటర్లు కూడా ఉన్నారు. డబ్బులు ఖర్చు చేసి కార్పొరేటర్లుగా గెలిచినా ఏపని చేసినా మాకేంటి అనే ధోరణిలో ఉన్నారే తప్ప తమ వార్డుల్లోనీ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించి సేవలందించాలని ఇంకిత జ్ఞానం కూడా లేకపోవడం దురదృష్టకరం. వర్షంపడితే రోడ్లపై నీరు నిలిచి ఆ కాలనీవాసులు ఇల్లు చేరేందుకు నానా హైరానా పడాల్సిన పరిస్థితి ఉంటుంది. దీనికితోడు ఖాళీ ప్రదేశాల్లో నీరు నిలిచి చెత్తాచెదారం కంప చెట్లు పెరిగి పందులకు, పాములకు నిలయాలుగా మారాయి. రాత్రిపూట తమ ఇండ్లకు చేరుకోవాలంటే వీధిలైట్లు లేక చీకట్లో ఎక్కడ ఏపాము వచ్చి కరుస్తుందో అనే భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఆయా ప్రాంతాల్లో కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులు పర్యటించి ఎక్కడ ఏ అభివృద్ధి పనులు చేయాలో నిర్ణయించుకొని కనీసం మెటల్ రోడ్లు కాలువలు నిర్మించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా కాలనీలో నీ ప్రజలు వార్డు అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎన్.రమేష్, కె.గోపీనాథ్, టి. రంగయ్య అధికారులను కోరారు. ఇద్దరు కార్పొరేటర్ల మధ్య ఉన్న ఈ కాలనీలో ప్రజలు వర్షం వస్తే ఇంట్లో నుంచి బయట అడుగుపెట్టలేని దుస్థితి ఉందన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు అధికార పార్టీ అనుచరుల ఇండ్ల ముందు మాత్రమే రోడ్లు వేసుకున్నారు. కొన్నిచోట్ల కాలువలు నిర్మించి మధ్యలో నిలిపివేసినందున మురుగు నీరు ఖాళీఫ్లాట్లలో నిలిచి దుర్వాసన, దోమలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. 10-20 ఏళ్ల నుండి ఇండ్ల పన్నులు చెల్లిస్తున్నా కనీసం మెటల్ రోడ్డు కూడా వేయడానికి కార్పొరేషన్ అధికారులు చొరవ చూపడం లేదు. ఏడాదికి 15శాతం ఇండ్ల పన్నులు పెంచుతున్న అధికారులు, పాలకులు పన్నులు చెల్లించే ప్రాంతాల్లో పర్యటించి వారి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలనే స్పృహ లేకపోవడం బాధాకరం. వెంటనే ప్రజాప్రతితులు, అధికారులు స్పందించి రోడ్లు కాలువలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వీధిలైట్లు వేయాలి

- ఎన్.రమేష్, సంతోష్ నగర్

1980వ సంవత్సరంలో కాలనీ ఏర్పడినా ఇంతవరకు కనీస సౌకర్యాలైన రోడ్లు కాలువలు వీధిలైట్లు కూడా వేయలేని దౌర్భాగ్య స్థితిలో నగరపాలక సంస్థ ఉంది. రాత్రిపూట ఈ వీధిలో గుండా తిరగాలంటే పాముల భయం వెంటాడుతుంది.

రోడ్లు ,కాలువలు వేయాలి.

రంగయ్య, సంతోష్ నగర్ కాలనీ డెవలప్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి

ఈ కాలనీలు ఏర్పడి20 సంవత్సరాలు అయినప్పటికీ వీకర్ సెక్షన్ కాలనీ కన్నా అధ్వాన్నంగా ఉన్నాయి. ఇద్దరూ కార్పొరేటర్లు మధ్య ఉన్న ఈ కాలనీలు కార్పొరేటర్ల నిర్లక్ష్యంతో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. సంతోష్ నగర్ బాలాజీ నగర్‌లకు కలిపే రోడ్లు వేయాలి అలాగే కాలువలు నిర్మించి వాటిని కలుపుతూ డ్రైనేజీ నీరు ఖాళీ స్థలాల్లో నిలువకుండా చేయాలి. కనీసం కమిషనర్ కార్పొరేటర్ తో కలిసి ఈ వార్డులలో పర్యటించి వాస్తవాలు తెలుసుకొని ప్రజల కష్టాలను తీర్చాలి.

సిల్వర్ జూబ్లీ విద్యార్థుల కలెక్టరేట్ ముట్టడి

- అన్నంలో పురుగు వస్తున్నాయి
- హాస్టల్‌లో మౌలిక వసతులు లేవు
- డిఆర్‌ఒకు విన్నవించిన విద్యార్థులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సిల్వర్ జూబ్లీ కళాశాల హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు శుక్రవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. సిల్వర్ జూబ్లీ హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని,మౌలిక వసతుల కల్పనలో క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రిన్సిపల్ వైఫల్యం చెందారని విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థుల దగ్గకు జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు వచ్చి విద్యార్థుల నుండి వినతిపత్రాన్ని స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ వెంటనే ఈ సమస్యలన్నిటిని జిల్లా కలెక్టర్ దృష్టికి, సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. విద్యార్థిలు సాయి ఉదయ్ , నవీన్ , శ్వేత మాట్లాడుతూ వసతి గృహంలో నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడంతో రోగాల బారిన పడుతున్నామన్నారు. గత నాలుగేళ్ల నుంచి ఇదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీ వీసి డివిఆర్ సాయి గోపాల్‌కు, ప్రిన్సిపల్ వివిఎస్ కుమార్‌కు సమస్యలు విన్నవించినప్పటికీ పరిష్కారం చూపడం లేదన్నారు. తినే అన్నంలో పురుగులు,బొద్దింకలు, వెంట్రుకలు వస్తున్నాయన్నారు. ఒక పూట కూడా అన్నం సరిగ్గా ఉండడం లేదన్నారు. ఎప్పుడూ ఒక పూట కూడా అన్నం సరిగ్గా తినడం లేదన్నారు. కూరగాయలు , నిత్యాసర సరుకులు కూడా నాణ్యత లోపంతో ఉన్నవాటినే వినియోగిస్తున్నారన్నారు. హాస్టల్లో మరుగుదొడ్లు సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఉందన్నారు. హాస్టల్ వార్డెన్‌ను వెంటనే మార్చాలన్నారు. హాస్టల్‌కు వాచ్‌మెన్ ఉన్నప్పటికీ రక్షణ చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సచిన్, భరత్, షణ్ముఖ, నవీన్, బాలకృష్ణ , సాదిక్ , కిషోర్ , మంజు , శ్రావణి , సుప్రియ శ్వేత రమ ,500 మంది పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

‘సంపూర్ణత అభియాన్’ను

సద్వినియోగం చేసుకోండి

- 6 అంశాలను సక్రమంగా అమలు చేయాలి
- పత్తికొండలో కలెక్టర్ పి.రంజిత్ బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాష

ప్రజాశక్తి-పత్తికొండ

కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ వారు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కింద వెనుకబడిన ప్రాంతాల్లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైద్యం, వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమానికి సంబంధింది, తదితర 6 అంశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ నియోజకవర్గం మద్దికెర మండలం కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పి.రంజిత్ భాష మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గత సంవత్సరం జనవరిలో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం ప్రవేశపెట్టిన్నారు. భారత ప్రభుత్వం ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం అమలు చేసేందుకు 500 వెనుకబడిన మండలాలను ఎన్నుకుందని, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 15 మండలాలను ఎన్నుకుందన్నారు. 15 మండలాల్లో కర్నూలు జిల్లా నుండి మద్దికేర, చిప్పగిరి, హోళగుంద మండలాలు ఎంపిక చేసిందని చెప్పారు. మొదటి ఫేస్ లో నీతిఆయోగ్ సంస్థ వారు గుర్తించిన 6 అంశాల్లో సెప్టెంబర్ 30 నాటికి 100 శాతం పురోగతి సాధించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. సెప్టెంబర్ మాసంలోపు నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించినట్లయితే. మిగిలిన 33 అంశాల్లో బ్లాక్ డెవలప్మెంట్‌కు సంబంధించిన ఫండ్స్ తెచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి 3 ఇండికేటర్లు, ఐసిడిఎస్ శాఖ కి సంబంధించి 1 ఇండికేటర్, వ్యవసాయ శాఖ కి సంబంధించి 1 ఇండికేటర్, డిఆర్‌డిఎకు సంబంధించి 1 ఇండికేటర్ మొత్తం 6 ఇండికేటర్లు (అంశాలు) ఉన్నాయన్నారు. వ్యవసాయ శాఖ మినహాయించి మిగిలిన అంశాల్లో ఇప్పటికే 80 శాతం పురోగతి సాధించామని, సెప్టెంబర్ 30 వ తేది నాటికి 100 శాతం పురోగతి సాధించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీ స్త్రీల యాంటినేటల్ రిజిస్ట్రేషన్‌లో 92 శాతం పురోగతి సాధించామని, సెప్టెంబంలోపు 100 శాతం రిజిస్ట్రేషన్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజిస్ట్రేషన్స్ మిస్ కాకుండా చూసుకోవాలన్నారు. డయాబెటిక్ స్క్రీనింగ్‌కు సంబంధించి మండలం లో ఉన్న ప్రతి ఇంటికి కూడా వైద్య ఆరోగ్య శాఖ వారు వెళ్లి హైపర్ టెన్షన్ ,డయాబెటిస్ అంటే షుగ, బిపి టెస్ట్ లు అందరికీ కూడా స్క్రీన్ చేశామన్నారు. ఎవ్వరికైనా సమస్య ఉంటే సంబంధిత వారికి మెడిసిన్స్ కూడా ఇస్తారన్నారు. దయచేసి మండలంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ చేయించుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. సప్లిమెంటరీ న్యూట్రిషన్‌కు సంబంధించి గర్భిణీ మహిళలు ఎవ్వరైతే రిజిస్ట్రేషన్ చేసుకున్నారో సంబంధిత గర్భిణీ స్త్రీలకు ప్రతినెలా హిమోగ్లోబిన్ టెస్ట్ చేయడంతో పాటు విటమిన్ డెఫిషియన్సీ ఉన్నట్లయితే సప్లిమెంటరీ న్యూట్రిషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. ఈ అంశాంలో ఇప్పటికే 100 శాతం పురోగతి సాధించామని, పురోగతి శాతం తగ్గకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి సాయిల్ టెస్టింగ్ చేయడం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఏదైనా సలహాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కె.శ్యాంకుమార్ మాట్లాడుతూ అస్పిరేషనల్ బ్లాక్ (సంపూర్ణత అభియాన్) కార్యక్రమాల ద్వారా గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. వ్యవసాయానికి సంబంధించి భూసార పరీక్ష కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన భూసార పరీక్షలు నిర్వహించి లాభసాటి పంట పండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పశ్చిమప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అస్పిరేషనల్ బ్లాక్ తరహాలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు తమ వంతు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కేంద్ర నీతీఅయోగ్ అధికారి శతి సబర్వాల్ మాట్లాడుతూ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం క్రింద సంపూర్ణత అభయాన్ కార్యక్రమంలో పొందుపరిచిన 6 అంశాల్లో 100 శాతం పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం, సంపూర్ణత అభియాన్, పోషణ్ అభియాన్, ఐసిడిఎస్ ద్వారా నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యక్రమాలు, వ్యవసాయం శాఖ వారు ఏర్పాటు చేసిన భూసార పరీక్ష మట్టి నమూనా, నేషనల్ రూరల్ లైవ్లీహుడ్స్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ అభియాన్ కిట్స్‌ను కలెక్టర్, పత్తికొండ ఎమ్మెల్యే, కేంద్ర నీతీ అయోగ్ అధికారి శృతి సబర్వాల్ పంపిణీ చేశారు. యాస్పిరేషనల్ బ్లాక్ కు సంబంధించి ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ పోస్టర్ పై కలెక్టర్, పత్తికొండ ఎమ్మెల్యే, ఢిల్లీ నీతిఅయోగ్ అధికారి శతి సబర్వాల్ సంతకాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చదివిన పాఠశాలలో విద్యను అభ్యసించడానికి అర్హత సాధించిన విద్యార్థి వినయ్‌కుమార్‌ను కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు శాలువతో సత్కరించారు. తొలుత డిఆర్‌డిఎ పిడి, వైద్య ఆరోగ్య శాఖ అదనపు డిఎంహెచ్ఒ, వ్యవసాయ శాఖ అధికారులు వారి శాఖల నుండి చేపట్టిన పురోగతి వివరాల గురించి వివరించారు. సంబంధిత అంశాల మీద ప్రజలకు అవగాహన కల్పించారు. పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి, సిపిఒ హిమ ప్రభాకర్ రాజు, డిఆర్‌డిఎ పిడి సలీబాష, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, మద్దికెర గ్రామ సర్పంచి సుహాసిని, ఎంపిపి అనిత యాదవ్, జడ్‌పిటిసి మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

విజయవాడ నుండి కర్నూలుకు త్వరలో విమాన సర్వీసులు

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి జి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ తెలిపారు. ఢిల్లీలో పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును మంత్రి టిజి భరత్ కలిశారు. విజయవాడ నుండి కర్నూలు ఎయిర్‌పోర్టుకు విమానసౌకర్యం కల్పించాలని, ముఖ్యంగా రాత్రి సమయంలో విమాన ల్యాండింగ్ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టిజి భరత్ చెప్పారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. విజయవాడ నుండి కర్నూలుకు విమాన సర్వీసులు త్వరలోనే ప్రారంభిస్తామని, ఏడాదిలోపు రాత్రి సమయాల్లో విమానాలు ల్యాండ్ అయ్యేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయిస్తానని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. ఈ మేరకు పనులు ప్రారంభించాలని వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారన్నారు. కర్నూలుకు విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తే ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు పారిశ్రామికవేత్తలు రాకపోకలు సాగించేందుకు సౌకర్యంగా ఉంటుందని టిజి భరత్ పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పిస్తే ఇండస్ట్రియల్ జోన్లో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతారన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

7న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో, భరత్ హాస్పిటల్ సౌజన్యంతో 7 వతేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం జయప్రదానికి లక్ష్మీనగర్ 24వ వార్డు స్థానిక నాయకులు శుక్రవారం వి.వెంకటేశ్వర్లు, వృత్తిదారుల సంఘం కార్యదర్శులు శ్రీనివాసులు, శేషాద్రి, ప్రచార కార్యక్రమం చేపట్టారు. వీధి స్థంబాలకు ఫ్లెక్సీ కట్టి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని ఎక్కువ మంది సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఎల్లగువేర, స్థానికులు జ్యోతి, కరపత్రాలను పంపిణీ చేశారు. శేషాద్రి,శ్రీనివాసులు తిమ్మప్పలు వీధిలో 10 చోట్ల ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

రైలు ప్రమాదంలో శుక్రవారం తెల్లవారు జామున ఓ యువకుడు మృతి చెందినట్లు రైల్వే జిఆర్ సిఐ అశోక్ కుమార్ తెలిపారు.. ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామానికి చెందిన హుసేనాపురం గ్రామానికి చెందిన చెందిన తరుణ్ కుమార్ (21) శుక్రవారం తెల్లవారి జామున సుమారు 1.30 గంటల సమయంలో బెంగళూరు నుంచి కర్నూలుకు రైలులో బయలుదేరాడు. కర్నూల్ రైల్వేస్టేషన్‌లోని 2వ ప్లాట్ ఫాం మీదకు రైలు చేరుకుంది. ప్లాట్‌పారం రైలు నుంచి ప్లాట్‌ఫారం మీదకు దిగే ప్రయత్నంలో కాలుజారి ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఈ నేపథ్యంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. రైల్వే సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

తాగునీటికీ కటకట

నన్నూరులో తాగునీటి ఎద్దడి-తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వేసవి కాలం అయితే తాగునీటి సమస్య ఉంటుంది. వర్షాకాలమైనా అక్కడ మాత్రం తాగునీటి సమస్య తీవ్రంగానే ఉంది. తాగునీటి సమస్యలు పరిష్కరించడంలో ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ అధికారులు కూడా వైఫల్యం చెందారు. ఓర్వకల్లు మండలంలోని నన్నూరు గ్రామపంచాయతీలో దాదాపుగా పదివేల మంది పైగా జనాభా ఉంటారు. ఇక్కడ గ్రామంలోని అనేక కాలనీలో నెల రోజులుగా తాగునీటి సరఫరా సరిగా కావడం లేదు. గ్రామంలో కొన్ని కాలనీలకు మాత్రమే తాగునీటి సరఫరా అవుతుంటే మిగతా కాలనీలోని ప్రజలకు మాత్రం అందడం లేదు. గతంలో కంటే ఇప్పుడు గ్రామంలో జనాభా సంఖ్య కూడా పెరుగుతుంది. తాగునీరు సరఫరా ఏ అర్ధరాత్రి వస్తాయేమోనని నెల రోజులుగా ప్రజలు నిద్రపోకుండానే వేచి చూస్తున్నా ఫలితం మాత్రం లేదు. గ్రామంలోని అనేక కాలనీలో తాగునీటి సరఫరా సరిగా కాకపోవడంతో ఖాళీ బిందెలు తీసుకొని బోర్ల దగ్గరికి ప్రజలు బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొంది. మరి కొంతమంది ప్రైవేట్ ట్యాంకర్లను తెప్పించుకొని నీటిని వినియోగించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.తాగునీటి ఎద్దడిని అరికట్టడంలో గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు దృష్టి సారించడం లేదు. తాగునీటి పైపులైన్లు కూడా అనేక చోట్ల చెడిపోవడంతో మరమ్మతులు చేసేవారు లేనటువంటి పరిస్థితి ఉంది. గ్రామంలో ప్రజలు మాత్రం తాగునీటి కష్టాలను నెలరోజులుగా ఎదుర్కొంటున్నప్పటికీ అటు ప్రజాప్రతినిధులు గాని అధికారులు గానీ స్పందించడం లేదు. ఇటీవల కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో గ్రామంలో మహిళలతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఇప్పటికైనా కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలుకోరుతున్నారు.

తాగునీటి నీటికోసం ఖాళీ బిందెలతో నిరసన (ఫైల్)

సమస్యలను వెంటనే పరిష్కరించాలి: మధు సిపిఎం నాయకుడు- నన్నూరు

నన్నూరులో గత నెల రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. గత కొన్ని రోజుల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో మహిళలతో ఖాళీ బిందెలను పట్టుకొని ఆందోళనలో కూడా నిర్వహించాం. గ్రామంలో అనేక కాలనీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నా ప్రజాప్రతినిధులు ,అధికారులు స్పందించడం లేదు. వెంటనే తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతాం.

ముగిసిన క్లస్టర్ వర్సిటీ రిజిస్ట్రార్ గడువు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డి శ్రీనివాసులు పదవీకాలం గడువు శనివారం నాటికి ముగిసింది. ఈ మేరకు ఆయన రిజిస్టర్ బాధ్యతలు నుండి రిలీవ్ అయి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్లో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించేందుకు వెళ్ళనున్నారు. అయితే ఇంచార్జ్ రిజిస్ట్రార్ నియామకంపై వర్సిటీలో చర్చ కొనసాగుతుంది. వర్సిటీ పరిధిలోని సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఉన్నాయి. సీనియర్ ప్రిన్సిపాల్ కు ఇంచార్జ్ రిజిస్ట్రార్ బాధ్యతలను అప్పగించే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.

ఆయనకు ఉన్న అనుభవాన్ని ఇక్కడే ఉపయోగించుకోవాలని అధికారులు యోచిస్తున్నట్లు తెలిసింది. త్వరలో నిర్ణయం జరగవచ్చని అనుకుంటున్నారు.

పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం దూపాడు గ్రామంలో సర్వేనెంబర్ 139 లో గత 20 సంవత్సరాలుగా భూమిలేని నిరుపేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాలుల ఇవ్వాలని ఎపి రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. పెద్ద పెద్ద బండరాళ్లు, చెట్లను తొలగించి, వేల రూపాయలు ఖర్చుపెట్టి సాగులోకి తీసుకొచ్చారని, మామిడి, జామ, సపోటా లాంటి పండ్ల చెట్లను నాటి సాగు చేస్తున్నారన్నారు. సాగు చేసిన భూమికి పట్టాలు ఇవ్వాలని అనేక రూపాలలో అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటి పట్టాలు ఇవ్వడం లేదన్నారు. అనేక ఆందోళనలు, ధర్నాలు చేసినప్పటికీ రాజకీయ ప్రమేయంతో దూపాడు గ్రామ ప్రజలకు న్యాయం జరగడం లేదన్నారు. దుపాడు లోని ఆ ప్రభుత్వ భూమిని శుక్రవారం ఆంధ్రప్రదేశ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి కె మధు సందర్శించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలు గ్రీన్ కో కంపెనీ లాంటివారికి అక్రమంగా వందల ఎకరాలు ఆక్రమించుకున్నా వారికి చట్టబద్ధత కల్పిస్తున్నారని పేదలకు ఇవ్వడానికి ప్రభుత్వాలకి చేతులు రావడం లేదన్నారు.

మాట్లాడుతున్న జి.రామకృష్ణ

ఇదేం న్యాయమని ఆయన ప్రశ్నించారు నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి స్పందించి సంబంధిత అధికారులతో దూపాడు గ్రామస్తులకు పట్టాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. పేదలకు పట్టాలి ఇవ్వకపోతే ఇతర ప్రజా సంఘాలను కలుపుకొనితహాశీల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోనాయకులు రైతులు హరిబాబు , చంద్రశేఖర్, లక్ష్మీదేవి, భూదేవి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి వంటసామగ్రి, ఇతర నిత్యావసర వస్తువులు అందజేస్తున్న గోవిందరెడ్డి

రైతును ఆదుకొన్న రెడ్ క్రాస్ సొసైటీ

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామానికి చెందిన రైతు బోయ నిమ్మకాయల సోమన్న ఇంట్లో గ్యాస్ లీక్ కావడంతో మంటలు చెలరేగి ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో వున్న బీరువాతోపాటు వస్తువులన్నీ పూర్తిగా దగ్ధమైపోయి నగదు, బంగారు ,దుస్తులు కూడా కాలిపోయి దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్న కుటుంబం గురించి తెలుసుకున్న కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ కెజి. గోవిందరెడ్డి, జిల్లా ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితులకు వంట సామానులతో కూడిన కిట్టు , బియ్యం ,నిత్యవసర సరుకులు , కొంత నగదును ఇచ్చి ఆదుకున్నారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి, రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ అత్యంత నిరుపేద అయిన రైతు సోమన్న కుటుంబానికి అండగా ప్రతి ఒక్కరూ నిలబడాలని తోచినంత సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. తమవంతుగా రెడ్ క్రాస్ తరపున ఈ చిన్న సహాయం అందిస్తున్నామని, ప్రభుత్వ అధికారులు, నాయకులు వెంటనే సోమన్న కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. మెడికల్ ఆఫీసర్ రామచంద్ర రావు, కుమారస్వామి రెడ్డి ,హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు, వైద్యం గిడ్డయ్య సాహితీ పురస్కార కమిటీ అధ్యక్షులు వైద్యం రామనాయుడు, పుల్లగుమ్మి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ ముందు బంకులకు నోటీసులు

ప్రజాశక్తి- సి బెళగల్

సిబెళగల్ లోని హైస్కూల్ ముందు అక్రమంగా వేసుకున్న బంకులను తొలగించుకోవాలని పంచాయతీ కార్యదర్శి సునీలారాణి శుక్రవారం నోటీసులు అంటించారు. పంచాయతీ అనుమతి ఏ మాత్రం ఇవ్వబోదని హైస్కూల్ ముందు బంకులు ఏర్పాటుతో ఆకతాయిల సంచారం అధికమయిందని అన్నారు. అంతేకాకుండా రోడ్డు కుంచించుకొని వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారకుండా ముందస్తుగా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

66 మందికి ఉద్యోగ నియామకాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : నగరంలోని స్థానిక సి క్యాంపులో ఉన్న జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో జరిగిన జాబ్ మేళాలో 66 మందికి ఉద్యోగ నియామకాలు చేపట్టినారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు 208 మంది అభ్యర్థులు హాజరయ్యారు. నాలుగు కంపెనీలు ఈ జాబ్ మేళాలో భాగస్వామ్యం అయ్యాయి.

సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

గ్రీన్‌కో కంపెనీపై చర్యలు తీసుకోవాలి

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణా చేసిన గ్రీన్‌కో కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి కోరారు. శుక్రవారం టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గోరుకల్లు రిజర్వాయర్‌కు కౌతాళం మండలం గుడికంబాల వద్ద ఉన్న ఇసుక రీచ్ నుంచి పెద్ద పెద్ద లారీలతో అక్రమంగా తరలిస్తున్నా మైనింగ్ అధికారులు చూసీచూడనట్లు వైసిపికి వత్తాసు పలికారని, దోచుకునేందుకు సహకరించారని విమర్శించారు. వైసిపికి కొమ్ము కాసిన మైనింగ్ అధికారుల వ్యవహార శైలిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక బరువు గల లారీలు నడపడం వల్ల రోడ్లన్నీ పాడయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలమయంగా మారిన రోడ్లపై ప్రయాణించాలంటే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో పని చేసి ఇప్పటికీ అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్న మైనింగ్ అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న గ్రీన్ కో కంపెనీకి అనుమతులు ఇచ్చిన మైనింగ్ అధికారులపై ఎసిబి అధికారులు కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన విధానం ద్వారా ఇసుక ఉచితంగా రవాణా చేసుకోవచ్చని, ఈనెల 8 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. సామాన్యులకు తక్కువ ధరకే ఇసుక అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత అన్నారు. తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి, నాయకులు కృష్ణ మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్, తిక్కస్వామి గౌడ్, చిన్న సుంకప్ప, గణేకంటి రఘు, వనికె నాగరాజు, గనేకంటి రామకృష్ణ, ఏబు పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

- తహశీల్దార్ చంద్రశేఖర్

ప్రజాశక్తి - ఆలూరు

డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ చంద్రశేఖర్

ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని, లేకపోతే చర్యలు తప్పవని తహశీల్దార్ చంద్రశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డీలర్లు విఆర్‌ఒ, ఎండియు ఆపరేటర్ల సమన్వయంతో కార్డుదారులకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని తెలిపారు. కార్డుదారులతో తంబ్ (వేలి ముద్ర) తీసుకున్న వెంటనే రేషన్ సరుకులు అందజేయాలని చెప్పారు. తంబ్ తీసుకున్న రెండు రోజులకు వేస్తామని చెప్పి కాలయాపన చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం అందజేసిన ప్రతి రేషన్ సరుకులు తప్పకుండా వేయాలన్నారు. డిటి రజనీ కాంత్ రెడ్డి, ఎన్నికల డిటి నాయక్, ఆర్‌ఐ బసవన్న గౌడ్, డీలర్లు పాల్గొన్నారు.

వాలంటీర్లకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

- డివైఎఫ్‌ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్తి- దేవనకొండ

మాట్లాడుతున్న శ్రీనివాసులు

గ్రామ/వార్డు వాలంటీర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డివైఎఫ్‌ఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాసులు, మండల సహాయ కార్యదర్శి ఎన్.చిన్న, వీరేందర్ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని వాలంటీర్లను కొనసాగిస్తామని, రూ.10 వేలకు జీతం పెంచుతానని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. ఆ హామీను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఆదోని ప్రభుత్వాస్పత్రిలో

కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతలు

- ఏడు నెలలుగా అందని జీతాలు

ప్రజాశక్తి - ఆదోని

శ్రమకు తగిన ఫలితం రాక చాలీచాలని వేతనాలతో ఆదోని ప్రభుత్వాస్పత్రిలో కాంట్రాక్టు ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు.

ఆస్పత్రి స్థాయి పెరిగిన

డివిజన్ కేంద్రమైన ఆదోనిలో గతంలో ప్రభుత్వాస్పత్రిగా ఉన్న ప్రస్తుతం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిగా స్థాయి పెరిగింది. ఆదోని ప్రభుత్వాస్పత్రిలో కాంట్రాక్ట్ జిఎన్‌ఎంలుగా 20 మంది పని చేస్తున్న నర్సులకు గత సంవత్సరం డిసెంబర్ నెల నుంచి ఏడు నెలలుగా జీతాలు అందకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నెలకు రూ.25 వేల నుంచి వేతనం మొదలవుతుంది.

శ్రమకు తగిన ఫలితం లేదు

గతంలో 100 పడకలుగా ఉన్న ఆస్పత్రిలో ప్రస్తుతం 200 పడకలకు స్థాయి పెరిగింది. రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నా సిబ్బంది సంఖ్య మాత్రం పెరగకపోవడంతో శ్రమ పెరిగిందని ఉద్యోగులు చెబుతున్నారు.

నిరుత్సాహ పడుతున్న ఉద్యోగులు

ఎంతో కష్టపడి జిఎన్‌ఎం నర్సింగ్ కోర్స్ పూర్తి చేసిన వారు కాంట్రాక్టు బేసిక్‌లోనైనా తమకు ఉద్యోగం దొరికిందని సంబరపడి చెబుతున్నారు. ఎంతో శ్రమతో ఉద్యోగం చేస్తుంటే నెలనెలా వేతనం రాక అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. వారి కష్టానికి సరిపడ నెలవారీ జీతం రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోతున్నారు. జీతాలు లేకుండా ఉద్యోగం చేయలేకపోతున్నామని, ఉద్యోగం వదిలేసి నిరుద్యోగులుగా జీవించలేని పరిస్థితిలో ఉన్నామని పేర్కొంటున్నారు. జీతాల కోసం ఎదురుచూస్తూ భారంగా బతుకు బండిని నడుపుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఉన్నతాధికారులు తమ కుటుంబ పరిస్థితిని గుర్తించి వెంటనే జీతాలు మంజూరు చేయాలని కోరుతున్నారు.

ఆస్పత్రి చీఫ్ వివరణ

కాంట్రాక్టు నర్సులకు వేతనాల విడుదలలో జరిగిన జాప్యంపై ఆస్పత్రి చీఫ్ శ్రీరాములు వివరణ ఇచ్చారు. ఆస్పత్రి స్థాయి పెరిగిందని, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాల విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. బిల్లు పాస్ అయిందని, సిఎఫ్‌ఎంఎస్ లాగిన్‌లో ఉన్నాయని చెప్పారు. త్వరలోనే కాంట్రాక్టు ఉద్యోగుల అకౌంట్‌కు జమ అవుతుందని వివరణ ఇచ్చారు.

శ్రీమఠం సేవలకు భక్తుల విరాళాలు

- మఠం మేనేజర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్ర స్వామి మఠంలో జరుగుతున్న సేవలకు భక్తుల నుంచి విరాళాలు వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముంబయికి చెందిన శ్రీరాఘవ కృష్ణన్ రాఘవేంద్రస్వామి దర్శనార్థం మంత్రాలయం వచ్చారని తెలిపారు. అనంతరం శ్రీమఠంలో జరిగే నిత్య సంపూర్ణ సేవ కోసం రూ.లక్ష అందించగా హంపా పాట్నాకు చెందిన అరుణ బసవరాజ్, ఆరాధానోత్సవాల సందర్భంగా నిర్వహించే అన్న సంతర్పణ సేవకు రూ.2,51,100 విరాళాలు ఇచ్చారని చెప్పారు. పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థుల ఆదేశాల మేరకు దాతలకు శేష వస్త్రం, జ్ఞాపికను అందజేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు కోర్సులు : ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు కోర్సులను ప్రవేశపెట్టినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జ్ఞానేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. ఆలూరు ప్రాంత విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లకుండా కళాశాలలో అదనంగా బిఎ (హిస్టరీ), బికామ్ (కంప్యూటర్), బీఎస్సీ (జువాలజీ) కోర్సులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'ఆస్పిరేషనల్ బ్లాక్'కు హాజరవ్వాలి

- ఎంపిడిఒ బరేన్ సాహెబ్

ప్రజాశక్తి - చిప్పగిరి

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంపై శనివారం చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం ఉంటుందని, ప్రజాప్రతినిధులు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడిఒ బరేన్ సాహెబ్ కోరారు. శుక్రవారం మండల కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు సమావేశానికి హాజరవుతున్నారని, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. పరిపాలన అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఒకే సిలబస్ అమలు చేయాలి

- యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లప్ప

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తున్న అన్ని మేనేజ్‌మెంట్ల పాఠశాలల్లోనూ ఒకే సిలబస్ అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిలుకలడోణ, కలుదేవకుంట, మంత్రాలయం, చెట్నిహళ్లి, తుంగభద్ర, రాంపురం, ఖగ్గల్ గ్రామాల్లోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సభ్యత్వ నమోదు చేపట్టారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న అన్ని మేనేజ్‌మెంట్ల పాఠశాలలతో పాటు ప్రయివేట్ పాఠశాలల్లో కూడా గతంలో ఒకే సిలబస్ అమలయ్యేదని తెలిపారు. కేంద్ర విద్యాసంస్థలు, కొద్దిపాటి ప్రయివేట్ పాఠశాలల్లో సిబిఎస్‌ఇ సిలబస్‌లు బోధించేవారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రమంతటా సిబిఎస్‌ఇ సిలబస్ అమలు చేస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటించిందని తెలిపారు. 1,046 ఉన్నత పాఠశాలల్లో మాత్రమే సిబిఎస్‌ఇ సిలబస్ ప్రారంభించారని చెప్పారు. రాష్ట్ర సిలబస్, సెంట్రల్ సిలబస్ పేరుతో రెండు రకాల సిలబస్‌లు అమలు చేశారని తెలిపారు. ఇలా రకరకాల సిలబస్‌ల పేరుతో విద్యారంగంలో ప్రయోగాలు చేస్తూ విద్యార్థుల్లో గందరగోళానికి తెర తీశారని చెప్పారు. ఏ సిలబస్‌లో బోధించాలో తెలియని అయోమయ పరిస్థితి ఉపాధ్యాయులకు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం రకరకాల సిలబస్‌లు, పరీక్ష విధానాలకు స్వస్తి పలికి రాష్ట్రమంతటా ఒకే సిలబస్ అమలు చేయాలని కోరారు. ఇందు కోసం స్కెర్ట్‌ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ నాయకులు రవికుమార్, జి.నాగరాజు, ఎమ్‌టి.రామకృష్ణ, జి.రాజశేఖర్, బసవరాజు, వెంకటేశ్వర్లు, గురురాజా, రవీంద్ర, వరలక్ష్మి, సువర్ణమ్మ, చిన్న ఎల్లప్ప, భార్గవ్ పాల్గొన్నారు. **కోసిగి**లోని వివిధ పాఠశాలలను సందర్శించి సమస్యలను తెలుసుకుంటూ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టారు. యుటిఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి, జిల్లా కార్యదర్శి నరసింహులు మాట్లాడారు. మండలంలో చాలా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్నాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ఏకోపాధ్యాయ పాఠశాలలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లప్ప, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిన్న వీరన్న, లక్ష్మన్న, యుటిఎఫ్ సీనియర్ నాయకులు శంకరయ్య, పెద్దారెడ్డి, నాగరాజు, జిక్రియ, శాంతన్న, వీరభద్ర, బాబు, పలాగి, భాగ్యరాజు, ఈరన్న, రవి, రామన్న పాల్గొన్నారు.

మంత్రాలయంలో సభ్యత్వ నమోదు చేపడుతున్న నాయకులు

కోసిగిలో...

ప్రధానోపాధ్యాయుడు సస్పెన్షన్

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని వల్లూరు గ్రామం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు సస్పెన్షన్‌కు గురయ్యారు. డిఇఒ శామ్యూల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు శుక్రవారం అధికారులు తెలిపారు. ఈ ప్రధానోపాధ్యాయులుపై గ్రామ నాయకులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు గతంలో ఫిర్యాదు చేశారు. విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టి సస్పెన్షన్ చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని సూగూరు గ్రామంలో విద్యుదాఘాతంతో మంత్రి గొండ (22) అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్‌ఐ గోపినాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గురువారం సాయంత్రం తమిళనాడు రవికి చెందిన బోరు బండి ద్వారా ఆదోనికి చెందిన ఏజెంట్ గోపాల్ అనే వ్యక్తి సూగూరు గ్రామంలో బోరు వేసేందుకు మంత్రి గొండతో కలిసి వచ్చారని తెలిపారు. బోరు బండికి డ్రైవర్‌గా ఒరిస్సాకు చెందిన మంత్రి గొండ వచ్చారని చెప్పారు. బోరు బండిని నడుపుతూ పైన ఉన్న విద్యుత్ తీగలకు తగిలి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలు కింద పడి మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని మంత్రాలయం రోడ్డు (తుంగభద్ర) రైల్వే స్టేషన్ సమీపంలో కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో పద్మ అనే మహిళ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్‌ఐ నరసింహ మూర్తి శుక్రవారం తెలిపారు. మంత్రాలయం గ్రామం రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన పద్మను కర్ణాటక రాష్ట్రంలోని అడివి కానాపురం గ్రామానికి చెందిన వీరేష్‌కి వివాహం చేశారని తెలిపారు. పద్మ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. పద్మ ఆత్మహత్య కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో జరిగినందున వారే కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్లాంటేషన్ మొక్కలు ఎక్కడికెళ్తున్నాయి..?

- ఉపాధి అధికారులపై డ్వామా పీడీ ఆగ్రహం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ప్లాంటేషన్ మొక్కలు ఎక్కడికి వెళ్తున్నాయని డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉపాధి హామీ చట్టం 17వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ప్రజా వేదిక నిర్వహించారు. మండలంలోని 17 పంచాయతీల్లో సోషల్ ఆడిట్ ఎస్‌ఆర్‌పి, డిఆర్‌పిలు నిర్వహించిన పనులను ప్రజా వేదికలో ప్రవేశపెట్టారు. వీటిలో అత్యధికంగా కడిమెట్ల పంచాయతీలో రికవరీ రూ.1,93,898, ఫైన్ రూ.7500, మిగతా గ్రామాలు అన్నీ కలిపి మొత్తం రూ.2,06,298, రూ.18,500 రికవరీ చేయాలని పీడీ అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ఉపాధి హామీ కింద లక్ష్యాలను సాధించడంలో అలసత్వం వహించిన జిల్లాలోని మొత్తం 78 మంది ఉపాధి అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని తెలిపారు. అడిషనల్ పీడీ మాధవి లత, విజయ్ కుమార్, ఏపీడీ అల్లీపీరా, ఎంపిడిఒ కొండన్న, ఎస్‌ఆర్‌పి ఆవులయ్య, ఎపిఒ విజయమోహన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీ అమర్‌నాథ్ రెడ్డి

ఉరుకుందలో వేలం పాటలు

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానంలో శుక్రవారం వేలంపాటలు నిర్వహించారు. ప్రతేడాది లాగానే పుణ్యక్షేత్రంలో టెంకాయలు విక్రయించడానికి, కొబ్బరి చిప్ప పోగు చేసుకోవడానికి ఆన్‌లైన్, షీల్డ్, బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఇందులో ఆన్‌లైన్‌లో ఎవరూ దరఖాస్తు చేయలేదు. బహిరంగ వేలం పాటలోనూ పాటదారులు పాల్గొన లేదని దేవాలయ డిప్యూటీ కమిషనర్ హెచ్.వెంకటేష్ పేర్కొన్నారు. షీల్డ్ టెండర్ బాక్స్‌లో ముగ్గురు టెండర్ ఫారం వేసినట్లు తెలిపారు. ఇందులో ఒకరు డిపాజిట్ చెల్లించకపోవడంతో అనర్హులుగా గుర్తించినట్లు చెప్పారు. మిగిలిన ఇద్దరిలో రామన్న గౌడ్ అనే పాటదారుడు రూ.75,00,699లకు టెండర్ బిడ్ నమోదు చేసినట్లు తెలిపారు. టెండర్ నిబంధనల ప్రకారం నగదును చెల్లించకపోవడంతో వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. ప్రసాదం అందించడం కోసం సి.వీరేష్, కె.మోహన్, కూరగాయలు సరఫరా చేయడానికి కిందిగేరి నరసన్న, విశ్వనాథ్ అనే పాటదారులు పాల్గొన్నట్లు తెలిపారు. టెంకాయల కోసం ఈనెల 25న మళ్లీ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సూపరింటెండెంట్లు మల్లికార్జున, వెంకటేష్, రామ్మోహన్ పాల్గొన్నారు.

వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు

ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

- వైసిపి జిల్లా కోశాధికారి మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలోని ఎల్లమ్మ పేటలో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని వైసిపి జిల్లా కోశాధికారి కొత్తకాపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనతో కలిసి మాట్లాడారు. నూతన గోపుర నిర్మాణానికి మధుసూదన్ రెడ్డి రూ.80 వేల విలువ చేసి 8 వేల ఇటుకలను అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు హనుమన్న, వెంకట్రాముడు, రెండో వార్డు సభ్యులు వడ్డే మాదన్న, గ్రామ పెద్దలు బతకన్న, గుండు మాదన్న, పూజారి లక్ష్మన్న, సూరన్న, అంజి, బోయ దొడ్డప్ప, కున్నూరు మధు, పెద్ద లక్ష్మన్న, నారాయణ, మాధవస్వామి, లాలప్ప, శ్రీరాములు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ నిర్వాహకులతో మాట్లాడుతున్న మధుసూదన్ రెడ్డి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మదాసి/మదారి కురువగా గుర్తించాలి : నాయకులు

ప్రజాశక్తి - ఆలూరు

ప్రభుత్వం సుమోటోగా జారీ చేస్తున్న కుల ధ్రువీకరణ పత్రంలో కురువలను ఎస్సీ కుల జాబితా 31లో ఉన్న మదాసి/మదారి కురువగా గుర్తించి కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని మదాసి/మదారి కురువ స్టేట్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మనేకుర్తి రాజశేఖర్ కోరారు. శుక్రవారం తహశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మనేకుర్తి గ్రామంలో కుల ధ్రువీకరణపై విఆర్‌ఒ విచారించకుండా విఆర్‌ఎ అని చెప్పుకునే వ్యక్తితో గ్రామస్తులకు వివరంగా చెప్పకుండా కురువల నుంచి ఆధార్, రేషన్ కార్డు తీసుకెళ్లి రెవెన్యూ కార్యాలయంలో బీసీ కురుబ/కురుమగా అప్‌లోడ్ చేస్తున్నారని తెలిపారు. అప్‌లోడ్ చేసిన వాటిని రిజెక్ట్ చేసి గ్రామస్తులను మభ్యపెట్టిన విఆర్‌ఒ, విఆర్‌ఎ అని చెప్పుకునే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి మదాసి/మదారి కురువ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ... సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్తులు సురేష్, ఆంజనేయ, లక్ష్మీకాంత్, హరికృష్ణ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- మదాసి కురువ సంఘం నాయకులు

ప్రజాశక్తి - హొళగుంద

నందవరం మండలం జొహరాపురం గ్రామంలో మదాసి కురువలపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మదాసి కురువ సంఘం ఆలూరు తాలూకా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మదాసి కురువ సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి మల్లయ్య, మండల సలహాదారులు శేషప్ప, యువ నాయకులు బసవరాజ్, కనకశ్రీ యూత్ నాయకులు ఎస్‌కె.గిరి, మదాసి కురువ సంఘం మండల అధ్యక్షులు పంపాపతి, చిన్నహ్యాట మాజీ సర్పంచి వీరభద్రప్ప మాట్లాడారు. నందవరం మండలం జొహరాపురం గ్రామస్తులపై వెటకోడవళ్లతో దాడి చేసిన అగ్రవర్ణాల వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పొలం విషయంలో కురువ మల్లేష్, కురువ నాగేంద్ర, కురువ పరమేష్, మహిళలు సరస్వతమ్మ, పెద్ద రాములమ్మపై అగ్రవర్ణాలకు చెందిన సంజీవరెడ్డి, బాలు రెడ్డి, అర్జున్ రెడ్డి, రాఘవరెడ్డి, రామకృష్ణా రెడ్డి వేట కొడవళ్లు, రాడ్లు, కర్రలతో దాడి చేశారని తెలిపారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. మదాసి కురువ సంఘం మండల సహాయ కార్యదర్శి గాది, నాయకులు గాదిలింగప్ప, మండల ఉపాధ్యక్షులు రవి, సలహాదారులు రామాంజనేయులు, డాక్టర్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి మైలారి, జాతీయ సంగోల్లి రాయన్న, తాలూకా ప్రధాన కార్యదర్శి మంజునాథ్, మదాసి కురువ కమిటీ మెంబర్ గోపాల్, సిద్ధప్ప, నరేగల్ల పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లోని కార్యాలయంలో కురువ సంఘం నాయకులు కురువ శివన్న, కురువ పుల్లన్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాగరాజు, శివ, హనుమన్న, శంకరప్ప పాల్గొన్నారు.

హొళగుందలో మాట్లాడుతున్న నాయకులు

ఎమ్మిగనూరు రూరల్

పత్రికా ప్రకటన

Dated: 05/07/2024

యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ డి.హరిత భర్త (లేట్) డి.హరికృష్ణ, కర్నూలు నివాసి, టెలికాం నగర్ ఇంటి దగ్గర నుండి వెళ్ళే దారిలో సి.క్యాంపు సెంటర్ నందు మా ఇంటి ప్రక్కన ఫ్రెండ్, నా క్లయింట్ డి.హరిత సంతకాలు చేసిన యూనియన్ బ్యాంక్, విజ్ఞాన మందిర్ బ్రాంచ్ కు చెందిన చెక్ బుక్కు నెం. 2050070 నుండి 2050080 ను ఏప్రిల్ నెలలో పోగొట్టుకుంది.

కావున పై తెలుపబడిన చెక్ బుక్కు ఎవరికైన దొరికిన యెడల వారు నాకు గాని లేదా నా క్లయింటు కు గాని తెలియజేసిన యెడల వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
కె.బలరాం,
న్యాయవాది, కర్నూలు.
O/o. 64-19A, Muncif Court Road Kurnool.
Cell : 9849722621

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) ADONI
S.O.P.No.06/2024

1. Gorava Sai Ganesh S/o Late Gorava Narasimha, Hindu, Aged about 21 years, R/o Gonegandla village & Mandal, Now residing at H.No.8-3- 881/1, Nagarjuna Nagar, Near Dargah, Khairathabad, Hyderabad, Telangana State.
2. Kuruva Veereshamma D/o Late Gorava Narasimha, W/o K. Yellappa, Hindu, Aged about 28 years, R/o H.No.5-87, Uppara Street, Gonegandla village & Mandal, Kurnool District. ... **Petitioners**

Vs.

Branch Manager, State Bank of India, Gonegandla Branch, Kurnool Dist. ...... **Respondent**

GENERAL NOTICE

అయితే పైన పేర్కొన్న పిటిషనర్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోనెగండ్ల బ్రాంచ్లో ఉన్న పిటిషన్ షెడ్యూల్ మొత్తానికి సంబంధించి పిటిషనర్లకు అనుకూలంగా వారసత్వ ధృవీకరణ పత్రాన్ని జారీ చేయడానికి పై పిటిషన్ ను దాఖలు చేశారు. పిటిషనర్లకు అనుకూలంగా వారసత్వ ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ఎవరికైనా ప్ర అభ్యంతరం ఉంటే, ఈ గౌరవనీయమైన కోర్టుకు **30.08.2024 ఉదయం 10.30 గంటలకు** వ్యక్తిగతంగా లేదా లి న్యాయవాది ద్వారా హాజరుకావాలి మరియు పేర్కొన్న పిటిషన్కు సమాధానం ఇవ్వండి, లేకుంటే విషయం స్పష్టంగా నిర్ణయించబడుతుంది.

షెడ్యూల్

పరిహారం మొత్తం రూ.2,00,000/- (రూ. రెండు లక్షలు మాత్రమే) చెల్లింపు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,గోనెగండ్ల బ్రాంచ్ పాలసీ నెం. 24060042229999901కి సంబంధించి రూ.2,00,000/- లేట్ గొరవ నరసింహ.

(By court Order)

B. ADISHESHAPPA, B.A. LLB.,
Advocate, H.No.5/745, M.S Nagar
Yemmiganur 518 360
Kurnool Dist.
Cell No.9885965252